నిశ్చయంగా మీ అందరిలోకెల్లా అల్లాహ్ పట్ల అత్యంత భయభీతి కలవాడను మరియు ఆయన గురించి మీకంటే బాగా తెలిసినవాడను నేనే

ఉమ్ముల్ ముమినీన్ ఆయిషా రదియల్లాహు అన్హా ఉల్లేఖన: ప్రవక్త సల్లల్లాహు అలైహి
వసల్లం వారికి పనులను ఆదేశించినప్పుడు, వారు చేయగలిగిన వాటినే ఆదేశించేవారు. వారు
ఇలా అన్నారు: "ఓ ప్రవక్తా! మేము మీలాంటి వాళ్ళం కాదు. నిశ్చయంగా అల్లాహ్ మీ గత మరియు భవిష్యత్ పాపాలను క్షమించాడు". అప్పుడు ఆయన ఎంతగా కోపగించుకున్నారంటే, ఆయన ముఖంలో కోపం స్పష్టంగా కనిపించింది. ఆ తర్వాత ఆయన ఇలా సెలవిచ్చారు: «నిశ్చయంగా మీ అందరిలోకెల్లా అల్లాహ్ పట్ల అత్యంత భయభీతి కలవాడను మరియు ఆయన గురించి మీకంటే బాగా తెలిసినవాడను నేనే».
[ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ నమోదు చేసినారు:]

విశ్వాసుల మాతృమూర్తి ఆయిషా రదియల్లాహు అన్హా ఇలా తెలియజేస్తున్నారు: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజలను ఏదైనా ఆచరణ (ఆరాధన) చేయమని ఆజ్ఞాపించినప్పుడు, వారు దానిని నిరంతరం కొనసాగించడంలో విఫలమవుతారేమోనన్న భయంతో, వారికి కష్టమైనది కాకుండా సులభమైన దానినే ఆజ్ఞాపించేవారు. ఆయన కూడా, వారికి ఆజ్ఞాపించిన సులభమైన పనులనే ఆచరించేవారు. అయితే వారు, ఆయన కంటే ఉన్నత స్థాయిలను పొందడానికి, తాము ఆరాధనలలో మరింత ఎక్కువగా శ్రమించాల్సిన అవసరం ఉందని భావించి, కష్టమైన పనులను తమపై విధించమని ఆయనను కోరారు. అప్పుడు వారు ఇలా పలుకుతారు: "ఓ రసూలుల్లాహ్! నిశ్చయంగా మా పరిస్థితి మీ పరిస్థితిలాంటిది కాదు, ఎందుకంటే అల్లాహ్ మీ గత మరియు భవిష్యత్ పాపాలను మన్నించాడు." దానికి ఆయన ముఖంలో స్పష్టంగా ఆగ్రహం కనిపించేంతగా ఆయన ఆగ్రహం చెందారు. ఆ తరువాత ఆయన ఇలా పలికారు: "నిశ్చయంగా మీలోకెల్లా అత్యంత దైవభీతిపరుడను మరియు అల్లాహ్ గురించి అత్యధికంగా తెలిసినవాడను నేనే. కావున, నేను మీకు ఆజ్ఞాపించిన దానిని మీరు చేయండి.

https://sunnah.global/hadeeth/te/show/65121